TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440




RNI: TELTEL12349

మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : సంచిక : 42 4- 5 - 2024 శనివారం పేజీలు : 6 వెల.4/-

## ఎండలో తిప్పితిప్పి సంపుతున్నారు

### పింఛన్ కోసం వృద్ధుల అగచాట్లు

- ఏపీలో పండుటాకుల విలవిల
- పెన్షన్ కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు
- ఎండ దెబ్బకు సొమ్మసిల్లి పోతున్న వృద్ధులు
- కేవైసీ చేయలేదని బ్యాంకులో బ్రేక్
- సగానికిపైగా ఎకౌంట్లు ఇన్‌యాక్టివ్
- దరఖాస్తు చేస్తే.. వారం తర్వాత చెల్లింపు
- ఉద్యోగులు బయటకు రారా అంటూ మండిపాటు
- ముసలోళ్లే ఎండలో తిరగాలా అని ఆగ్రహం
- ప్రభుత్వంపై పెన్షన్‌దారుల సీరియస్





విజయవాడ

ఏపీలో రాజకీయంతో పండుటాకులు అల్లాడిపోతున్నాయి. ఉదయం ఏడుగంటలతో వేసవి నిప్పుల కొలిమిని తలపిస్తుంటే... పెన్షన్ తీసుకోవటానికి వృద్ధులు అల్లాడిపోతున్నారు. పెన్షన్ డబ్బులు తీసుకోవటానికి బ్యాంకుల్లో పడిగాపులు పడుతున్నారు. పెన్షన్‌దారులకురెండో రోజు కూడా తిప్పలు తప్పలేదు. గ్రామాల నుంచి ఆటోల్లో బ్యాంకులకు చేరితే 10 గంటల తరువాత సిబ్బంది కసురుకొంటున్నారు. బ్యాంకు ఖాతాలు కైవైసీ కాలేదని, అకౌంట్ ఇన్ యాక్టివ్ అయిందని, పక్కకు వెళ్లి కైవైసీ చేయించుకోండని చావు కబురు చెబుతున్నారు. ఈ తతంగం పూర్తి కావటానికి గంటపైగా సమయం పడుతోంది. ఒక్కొక్క సారి సర్వర్ మొరాయిస్తోంది. ఇది సరే.. పెన్షన్‌దారులబ్యాంకు అకౌంటుల్లో సగానికి పైగా ఇన్‌ఆపరేటివ్ అయ్యాయి. ఇప్పటి వరకూ ఇంటికి వచ్చి డబ్బులు ఇవ్వటంతో వృద్ధులకు బ్యాంకులతో పని లేదు. దీంతో బ్యాంకు కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం అకౌంట్లు ఇన్ యాక్టివ్ కావటంతో అకౌంట్లను ఆపరేషన్‌లోకి తెచ్చేందుకు ఆధార్ కార్డు కాపీతో సహా దరఖాస్తు ఇవ్వాలని బ్యాంక్ అధికారులు ఆదేశాలు ఇచ్చారు. దరఖాస్తు ఇచ్చిన వారిని వారం రోజులు తరువాత రావాలని కొన్ని బ్యాంక్‌ల యాజమాన్యాలు చెబుతున్నాయి. దరఖాస్తులు నింపడం కూడా చేతకావడం లేదని పెన్షన్ దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బ్యాంక్‌లకు వస్తున్న సాధారణ ఖాతాదారులను దరఖాస్తులు నింపాలని పెన్షన్‌దారులు ప్రాధేయపడుతున్నారు. మండుటెండలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అల్లాడిపోతున్నారు. శుక్రవారం కూడా ఎండ నిప్పులు కురిపిస్తోంది. ఉష్ణోగ్రత 46 డిగ్రీలకు చేరింది. సాయంత్రం నాలుగు గంటల వరకే బ్యాంకుల్లో పెన్షన్ చెల్లిస్తారు.

### వృద్ధుల ఆగ్రహం.. శాపనార్థాలు

ఈ ఇబ్బందులు రావడానికి చంద్రబాబే కారణమని వలంటీర్లు చెప్పారని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగనే ఈ విపత్తుకు కారణమని , అధికారులే ఈ డ్రామాలు ఆడుతున్నారని మరి కొందరు వృద్ధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను ఇన్ని కష్టాలు పెడుతున్న వీరికి తమ ఉసురు తగులుతుందని పెన్షన్ దారుల శాపనార్థాలు పెడుతున్నారు.గతంలో ఇళ్లకు ఇచ్చి డబ్బులు ఇచ్చారు. ఇప్పుడు ఎందుకు ఇవ్వరు? అని ప్రశ్నిస్తున్నారు. బ్యాంకుల్లో చెల్లించటమేమిటీ? ఈ ఎండల్లో ఎలా రాగలం. ఈ వడగాలికి తట్టుకోగలమా? సచివాలయం ఉద్యోగులు బయటకు రాలేరా? ఆఫీసులో ఏసీల్లో కూర్చుంటారా? పెన్షన్ డబ్బులు ఇవ్వాల్సింది ఎవరు? వాళ్లేమో ఎండకు బయటకు రారు, మేము ఈ మండుటెండలో చావాలా? అని వృద్ధులు ప్రశ్నిస్తున్నారు. ఎవరి పని వాళ్లు చేయకుండా.. ఈ ఇబ్బందులకు కారణాలను ఒకరి మీద మరొకరు వేసుకుంటూ మమ్మల్ని కష్ట పెడుతున్నారని, ఓట్లు వేసేటప్పుడు వీళ్ల సంగతి చూస్తాం అని వృద్ధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిపై

## కేసు నమోదు

- బండి సంజయ్‌పై ఫేక్ వీడియో, కాల్ రికార్డింగ్
- సోషల్ మీడియాలో పోస్ట్
- వెలిచాల రాజేందర్ రావుపై ఈసీకి ఫిర్యాదు



తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతోంది. విమర్శలు, ప్రతివిమర్శలతో ప్రచారం హోరెత్తుతోంది. ప్రధాన పార్టీల నేతల మాటల తూటాలతో రాష్ట్రంలో దద్దరిల్లుతోంది. ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంలో వారు చేసే కొన్ని వ్యాఖ్యలు, గెలుపు కోసం వారు చేసే కొన్ని పనులు వివాదానికి దారి తీస్తున్నాయి. కొన్నిసార్లు కేసులు నమోదు కూడా అవుతున్నాయి. తాజాగా ఇలాంటి ఘటనే కరీంనగర్లో చోటుచేసుకుంది. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తన సొంత సోషల్ మీడియా ఖాతాలో కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ అనని మాటలను అన్నట్లుగా డీప్ ఫేక్ వీడియోలు, కాల్ రికార్డింగ్ సృష్టించి దుష్ప్రచారం చేశారన్న ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వెలిచాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, పోలీసులకు బీజేపీ నేత కొట్టె మురళీ క్రిష్ణ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కొట్టె మురళీ క్రిష్ణ ఫిర్యాదుపై కరీంనగర్ టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## పేదల ప్రాణాలతో రాజకీయమా?

### సీఎస్‌కు చంద్రబాబు లేఖ

**అమరావతి:** పింఛన్ల పంపిణీలో ప్రజల ఇబ్బందులపై సీఎస్ జవహర్రెడ్డికి టిడిపి అధినేత చంద్రబాబు లేఖ రాశారు. గత నెలలో 35 మంది, ఇప్పుడు ఒక్కరోజే ఆరుగురు మృతి చెందారని పేర్కొన్నారు. పేదల ప్రాణాలతో రాజకీయం చేయడం మానుకోవాలి.. తక్షణమే ప్రతి లబ్దిదారుడికి ఇంటింటికి పింఛన్లు అందించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల్ని వేధించి అధికార పార్టీకి లాభం చేకూర్చేలా వ్యవహరిస్తారా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

## ‘ఎన్నికల తర్వాత కేసీఆర్ కనుమరుగు’



లోక్ సభ ఎన్నికల తర్వాత కేసీఆర్ శకం ముగుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నల్లగొండ జిల్లా తీన్మార్ మల్లన్న నామినేషన్ కార్యక్రమంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటుతో తీన్మార్ మల్లన్నను గెలిపించాలన్నారు. కేసీఆర్ అక్రమాలను నిజాయితీగా బయటపెట్టిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేసీఆర్ శకం ముగుస్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసిఆర్ ఎన్డీఏ కూటమిలో ఉన్నారా ఇండియా కుటుంబం లో ఉన్నారా? అని ప్రశ్నించారు. కేసిఆర్ మాటలు వింటుంటే... ఆయన ఆరోగ్య పరిస్థితి, మానసిక స్థితి బాగాలేదేమో అనిపిస్తుందన్నారు. ఆర్ఆర్ టాక్స్ అంటూ మోడీ దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఆదాని, అంబానీ టాక్స్ వసూలు చేస్తూ దేశ సంపదనను దోచేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే సమావేశాల్లో జీవో నెంబర్ 46 ను రద్దు చేస్తామన్నారు. నల్లగొండ, భువనగిరి 2 లోక్ సభ స్థానాలను భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. గల్లీ నుండి నన్ను ఢిల్లీ వరకు పంపిన మీకు నా చర్మం వలిచి చెప్పులు కుట్టించినా తక్కువే అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల కోసం నా ప్రాణాలైన ఇస్తానని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

## రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు

- రిజర్వేషన్లపై కావాలనే తప్పుడు ప్రచారం
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్



సీఎం రేవంత్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రిజర్వేషన్లపై కావాలనే ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. లోక్ సభ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అబద్ధాలతో అడ్డదారులు తొక్కుతోందని విమర్శించారు. ఎలాగైనా గెలవాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ నేతలు వర్గాల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ పలుమార్లు అవమానించిందని విమర్శించారు. ఆయన చేసిన రిజర్వేషన్ ప్రతిపాదనలు నెహ్రూకు నచ్చలేదని... అందుకే అంబేద్కర్‌ను ఓడించారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక అంబేద్కర్‌కు గౌరవాన్ని పెంచినట్లు తెలిపారు. దళితులు, ఆదివాసీలకు అధికారం అందించిన ఘనత తమ పార్టీకే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసును నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.



## నాలుగో దశ బరిలో 1717మంది

### 10 రాష్ట్రాల్లో 96 లోక్‌సభ స్థానాలకు.. మే 13న పోలింగ్

సార్వత్రిక ఎన్నికల 4వ విడత పోలింగ్ 10 రాష్ట్రాల్లో జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. రెండు తెలుగు రాష్ట్రాలతో సహా 10 రాష్ట్రాల్లో 96 లోక్‌సభ స్థానాలకు మే 13న పోలింగ్ జరుగుతుందని, 1717 మంది అభ్యర్థులు బరిలో నిలిచారని ప్రకటించింది. మొత్తం 4264 నామినేషన్లు దాఖలు కాగా, పరిశీలన తర్వాత 1970 మిగిలాయని.. ఉపసంహరణ గడువు తర్వాత 1717 మంది పోటీలో నిలిచారని వివరించింది. రాష్ట్రాలవారీగా 96 లోక్‌సభ స్థానాలకు ఎంత మంది పోటీ చేస్తున్నారనే వివరాలను శుక్రవారం వెల్లడించింది.

### పోటీలో ఉన్న అభ్యర్థులు

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 25 లోక్‌సభ స్థానాలకు 454 మంది

తెలంగాణలో 17 స్థానాలకు 525 మంది

బిహార్‌లో 5 స్థానాలకు 55 మంది

జమ్మూ కశ్మీర్‌లో ఒక్క స్థానానికి బరిలో 24 మంది

జార్ఖండ్‌లో 4 స్థానాలకు 45 మంది

మధ్యప్రదేశ్‌లో 8 స్థానాలకు 74 మంది

మహారాష్ట్రలో 11 స్థానాలకు బరిలో 298 మంది

ఒడిశాలో 4 స్థానాలకు బరిలో 37 మంది

ఉత్తరప్రదేశ్‌లో 13 స్థానాలకు బరిలో 130 మంది

వెస్ట్ బెంగాల్‌లో 8 స్థానాలకు 75 మంది



# భవన కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

బచ్చన్నపేట మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుడైన రాగిచెట్టి కిషన్ భార్య రాగిచెట్టి భాగ్యమ్మ అనారోగ్యంతో గతవారం మరణించగా, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాగిచెట్టి కిషన్ కుటుంబాన్ని పరామర్శించి 11,500రూపాయలు, ఆర్థిక సాయం అందించారు, అనంతరం మాట్లాడుతూ భావన నిర్మాణ కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చిన తమ సంఘం ,తమకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, గంధమల్ల కిష్టయ్య, అల్వాల రాజు, కొల్లూరు రవి,ఉప్పరి నరసయ్య, అల్వాల ఉప్పలయ్య, కిష్టయ్య,మధురెడ్డి, కుకుడాల పుల్లయ్య, కుక్కుడాల పాండురంగం, రాగిరి మురళి, టేకులపల్లి సంపత్, గంధమల్ల నరేష్, ఇరుగు మహేందర్, గుడ్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరప్రత్యుత్తరాల్లో సమాచార హక్కు చట్టం-2005 'లోగో' ఉండాలి

**రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్**

**మన సాక్షి గొంతుక మే 3 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**



సమాచార హక్కు చట్టానికి బహుళ ప్రచారం కల్పించి ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టంపై ఓ చిహ్నం (లోగో )కు రూపాకల్పన చేసింది. దేనికి విశేష ప్రచారం కల్పించడం ద్వారా సామాన్యుడు అవసరమైన సమాచారంతో పాటు పాలనలోని లోటుపట్లను ఎత్తి చూపించే అవకాశాలను ఇవ్వాలని భావించి లోగోను రూపొందించింది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు (డీవోపీటీ ఓఎం నెం. ఎఫ్ 1/13/2010-ర్ తేది :24-1-2011, ఏపీ ప్రభుత్వ సరుక్యులర్ యు.వో.నోట్ నెం.5332/జీపీఎం&ఏఆర్/2011 తేది : 19-10-2011)జారీ చేసింది. అధికార యంత్రంగం చేయు ఉత్తర ప్రత్యుత్తరలాన్నింటిలో సమాచార హక్కు చట్టం లోగోను తప్పనిసరిగా వినియోగించాలని ఆ ఆదేశాల్లో స్పష్టంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేర్కొన్నాయి.వ్యక్తిగత, ప్రజాసమస్యల పరిష్కారం కోసం, సలహాలు సూచనలు కోసం సంప్రదించవలసిన ఫోన్ నెం. FWO RTI రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్,9885122005 తెలియపర్చుతాను

# సాయి కృష్ణ కాలనీ సమస్యలపై కరెంటు డిపార్ట్మెంట్ వారు వెంటనే స్పందించాలి










**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా**

రామంతపూర్ సాయి కృష్ణ కాలనీలో కరెంట్ పోల్స్ వేసి గత కొన్ని సంవత్సరాలుగా అవుతుంది కానీ ఇప్పుడు వరకు కొత్త ఫోల్స్ వేయడం గానీ కొత్త కరెంటు వైరస్ వేయడం గానీ త్రీఫేస్ కరెంటు వేయడం గాని స్ట్రీట్ లైట్స్ వేయడం గానీ ఇప్పుడు వరకు ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వాళ్ళు చేయలేదు. గత కొన్ని నెలలుగా ఏ ఈ గారికి లైన్ మాన్ కి అందరికీ వినతిపత్రం ఇవ్వడం జరుగుతుంది కానీ ఇప్పుడు వరకు కరెంట్ డిపార్ట్మెంట్ వారు స్పందించలేదు అదేవిధంగా సాయి కృష్ణ కాలనీలో సింగల్ ఫేస్ కరెంటు ఉండడం వలన కాలనీవాసులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఎందుకంటే లోడ్ ఎక్కువ పడడం వల్ల కూలర్లు గాని ఫ్రిడ్జిలు గాని టీవీలు గాని కాలిపోవడం జరుగుతుంది మరి సాయి కృష్ణ కాలనీ తరఫున మా డిమాండ్ కొత్త పోల్స్ వేయాలి త్రీఫేస్ కరెంటు వేయాలి కొత్త వైర్లు వెయ్యాలి స్ట్రీట్ లైట్స్ వేయాలి మరి కరెంటు అధికారులు వెంటనే స్పందించి సాయి కృష్ణ కాలనీలో కరెంటు సమస్యని స్పందించి వెంటనే అమౌంటు శాంక్షన్ చేయవలసిందిగా మరి కరెంటు డిపార్ట్మెంట్ ఏ ఈ గారికి కాలనీ తరఫున కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులు బాలకృష్ణ, బాలరాజు, శంకర్, మోహన్ ,ఆనంద్, రఫిక్, షరీఫ్, చారి ,అంజి ,నాగరాజు

# రఘురామ్ రెడ్డి గెలుపే లక్ష్యం..

**- మండుటెండలు సైతం లెక్కచేయకుండా ప్రచార పర్వం**

**- కాంగ్రెస్ గెలుపు కోసం రఘునంతం పాలెం మండలంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమం**

**- రఘురామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం**

**తుమ్మల యుగంధర్**





**మన సాక్షి గొంతుక/తెలంగాణ బ్యూరో**

ఖమ్మం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ రెడ్డి గెలుపు లక్ష్యంగా ఎన్నికల ప్రచారం. ఈ సందర్భంగా రఘునాథ్ పాలెం మండలలలో గ్రామలల్లో ఉపాధి హామీ కూలీలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వారితో కలిసి పనులు చేశారు, కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ.. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ రెడ్డి ని గెలిపించుకొనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఆయనకు ప్రజలు నీరాజనం పలికారు. తుమ్మల యుగంధర్ " మాట్లాడుతూ.. హస్తం మన నేస్తం అంటూ 10 ఏండ్లు పరిపాలించిన బీజేపీ, బిఆర్ఎస్ చేసింది ఏమి లేదు దోపిడీ తప్ప, ప్రజాలకు మాయమాటలు చెప్పి పబ్బం గడిపరన్నారు, మళ్ళీ వాళ్ళ మాయమాటలను నమ్మి మోసపోవద్దన్నారు, రాష్ట్రంలో ప్రజా పాలన ఎలా కొనసాగుతుందో దేశంలో కూడా ప్రజా పాలన రావాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి రఘురామ్ రెడ్డి ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్ చౌవాన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఖమ్మం జిల్లా పాల్గొన్నారు.

# నర్మెట్ట మండలంలో ఉచిత వేసవి కరాటే శిక్షణ శిబిరం




**- నెల రోజులపాటు ఉచిత కరాటే శిక్షణ**

**- ప్రతిరోజు ఉదయం 5.30 నుండి 7 గంటల వరకు, సాయంత్రం 5:00 నుండి 6:00 గంటల వరకు**

**- ఉత్సాహంగా కరాటే నేర్చుకుంటున్న చిన్నారులు**

**మన సాక్షి గొంతుక, నర్మెట్ట ప్రతినిధి**



నర్మెట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ జోరుగా.. హుషారుగా.. సాగుతుంది. డివైఎస్ఓ జనగామ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వేసవి కరాటే శిక్షణ శిబిరం చిన్నారులు, విద్యార్థుల్లో నూతనోత్తేజాన్ని నింపుతున్నది. ఈ నెల 1న మొదలైన ఉచిత వేసవి కరాటే కోచింగ్ క్యాంప్ ప్రతిరోజు ఉదయం 5:30 గంటల నుండి 7 గంటల వరకు మరియు సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు శిక్షణ ఉంటుంది. కాగా ఈ సమ్మర్ క్యాంపు ఈ నెల 30వ తేదీ దాకా నిర్వహించనున్నారు. యొక్క ఉచిత కరాటే కోచింగ్ క్యాంపు లో విద్యార్థులకు కరాటే శిక్షణ ఇవ్వడానికి కోచ్ గా ఎర్రవెల్లి బాబు(కరాటే మాస్టర్) ను నియమించినట్లు డివైఎస్ఓ తెలిపారు. ఈ సందర్భంగా కరాతే మాస్టర్ ఎర్రవెల్లి బాబు మాట్లాడుతూ... విద్యార్థులను, యువతను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంచేందుకే డివైస్ ఓ జనగామ వారి ఆధ్వర్యంలో ఉచిత వేసవి కరాటే కోచింగ్ క్యాంప్ నిర్వహించింది. ఈ ఉచిత కరాటే క్యాంపులో విద్యార్థులు చిన్నారులు ఎంతో ఇష్టంగా ఉత్సాహంగా హుషారుగా కరాటే నేర్చుకుంటున్నారు అని అన్నారు. నేటి పరిస్థితుల్లో విద్యార్థులకు చదువుతో పాటు కరాటే, క్రీడ వంటివి చాలా ముఖ్యం. యువతను ఇలాంటి వాటిల్లో రాణిస్తే జీవితంలో వారు ఉన్నతంగా ఎదుగుతారని వారు తెలిపారు. ప్రస్తుత సమాజంలో ప్రతిరోజూ దేశంలోని ఏదో ఒక ప్రాంతం లో బాలికలు, ఆడ పిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో తల్లిదండ్రులు తమ పిల్లలను చదువులకోసం బయటికి పంపించాలంటేనే ఆందోళన చెందుతున్నారు. బాలికలకు చదువు ఒక్కటే సరిపోదని.. వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరం, ఈ వేసవిలో ఇదే మంచి సమయంగా భావించి తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ ఉచిత కరాటే శిక్షణలో చేర్చి శిక్షణ అందించాలని వారు కోరారు.

# ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత

**- కాంగ్రెస్ తోనే పేద ఆర్యవైశ్యులకు న్యాయం**

**- పోరాట ఫలితంగానే రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు**

**- ఇచ్చిన మాటకు కట్టుబడిన సీఎం రేవంత్ రెడ్డి**

**- నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా నిలవాలి**





**గజ్వేల్,మే,03,మనసాక్షి గొంతుక**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ చైర్మన్ కాల్వ సుజాత పేర్కొన్నారు.శుక్రవారం గజ్వేల్ లో నిర్వహించిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి,రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,మడుపు భూంరెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ లతో కలిసి ఆమె మాట్లాడుతూ గతంలో ఆర్యవైశ్యులు శ్రీమంతులు కాగా,ప్రస్తుతం 80 శాతం మంది ఆర్యవైశ్యులు పేదరికాన్ని అనుభవిస్తున్నట్లు స్పష్టం చేశారు.గత కెసిఆర్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చి విస్మరించడంతో ఆగ్రహించిన ఆర్యవైశ్యులు రాష్ట్ర వ్యాప్తంగా ఓటుతో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పినట్లు తెలిపారు.అవినీతి,అక్రమాలతో కెసిఆర్ కుటుంబ సభ్యులు ఆగర్బ శ్రీమంతులు కాగా, మధ్యతరగతి ప్రజలు,పేదలు మరింత పేదరికంలో కూరుకుపోయినట్లు చెప్పారు. 11 ఏళ్ల పోరాటం ఫలితంగా వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కాగా,పట్టుబట్టి మేనిఫెస్టోలో ప్రకటింపజేసి అధికారం చేపట్టిన వెంటనే అమలు చేసినట్లు గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంతో పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి మార్గం ఏర్పడగా,అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలనే లక్ష్యంతో 36 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ దక్కించుకున్నట్లు పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు తీవ్ర అన్యాయం జరిగి%శీ%దని, అభద్రతా భావం ఉండేదని అన్నారు.ఎన్ని కష్టాలు వచ్చినా ఆర్యవైశ్యులు బయట చెప్పరని,న్యాయంగా వ్యాపార%శీ% చేసుకుంటూ ముందుకు వెళ్తారని చెప్పారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను గెలిపించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి,ఆర్యవైశ్య సంఘం మహాసభ జిల్లా అధ్యక్షుడు కాచం నవీన్ గుప్త,నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సిద్ది బిక్షపతి,అత్తెల్లి లక్ష్మయ్య గుప్త,సత్యనారాయణ గుప్త, మల్యాల భద్రయ్య గుప్త, తోట బిక్షపతి గుప్త,సూర అంజనేయులు గుప్త, వెంకటయ్య గుప్త,హరినాథ్ గుప్త,రంగయ్య గుప్త,బాలేశ్ గుప్త,ఎర్రం శ్రీనివాస్ గుప్త, జగ్గయ్యగారి శేఖర్ గుప్త,నవీన్ గుప్త,ఉమేష్ గుప్త, కొండలు,అశోక్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మర్కూక్ మండల కేంద్రంలో బీజేపీ గడపగడప ప్రచారం

## దోపిడీదారులకు కొమ్ము కాస్తున్న బిఆర్ఎస్,బిజెపిల ను ఓడించండి

-సిపిఎం బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను గెలిపించండి.

-బొడెంకి చందు CPM జిల్లా కమిటీ సభ్యులు



మన సాక్షి గొంతుక మే 03(చెన్నూర్)

చెన్నూరు మండలం రాజన్న కాలనీలో బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోడెంకి చందు మాట్లాడుతూ మే 13 ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయించబోయే ఎన్నికలు గత పది సంవత్సరాల బిజెపి పాలనలో మాటలు మూటలు తప్ప చేతులు చటాక్ అంతా కూడా లేవని అన్నారు. బిజెపి ప్రభుత్వం చెప్పిన జన్ ధన్ యోజన,అవాజ్ యోజన,సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలని చెప్పిన హామీలను అమలు చేయకపోగా మతాల పేరుతో చిచ్చుపెట్టే ప్రయత్నంచేస్తు బిజెపి ప్రభుత్వం ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నది. ఇండియా కూటమిలోని కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను గెలిపించి,బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడం సమ్మక్క,రాతిపల్లి నగేష్,ఉమా రాణి,బండారు రాజేశ్వరి,తుమ్మ రేణుక,బొందన్న,అనసూర్య,స్వరూప,సుజాత, లక్ష్మి,శ్యామల పోషన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తికోసం చంపటానికి సిద్ధమైన, కట్టుకున్న భార్య, కడుపున పుట్టిన బిడ్డలు



ఘట్కేసర్, 3 మే (మన సాక్షి గొంతుక)

30 సంవత్సరాల నుండి కట్టుకున్న భార్యకి, కడుపున పుట్టిన బిడ్డలకు ఏ కష్టం రాకుండా పోషిస్తూ... వారికోసం ఆస్తులు కూడబెట్టిన, కనికరం లేకుండా ఆస్తికోసం కడతేర్చటానికి సిద్ధమైన భార్య, కన్న బిడ్డలు. మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ లోని అంబేద్కర్ నగర్ లో కట్టుకున్న భర్తనే ఆస్తికోసం, కన్న బిడ్డలతో కలిసి మూడు రోజులుగా ఒక గదిలో బంధించి, చిత్రహింసలకు గురి చేస్తూన్న ఉదాంతం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఘట్కేసర్ అంబేద్కర్ నగర్లోని, బుడగ జంగాల కాలనీలో నివాసముంటున్న భర్త పత్తి నరసింహ (50), భార్య పత్తి భారతి (45) ల మధ్య కొన్ని సంవత్సరాలుగా ఆస్తి విషయంలో వారిద్దరి మధ్య గొడవలు జరుగుతుండడంతో, వారి బాధలను భరించలేక, నరసింహ సంవత్సర క్రితం ఇల్లు వదిలి వెళ్లిపోగా, అతని ఆచూకీ తెలుసుకున్న, భార్య బిడ్డలు కలిసి వెళ్లి నరసింహ ను పట్టుకొచ్చి, సొంత ఇంట్లో ఓ గదిలో గొలుసుతో కట్టేసి నిర్బంధించి. నరసింహ పేరు మీద ఉన్న ఆస్తిని, తమ పేరున రాయమని మూడు రోజులుగా, కొట్టి చిత్రహింసలకు గురి చేస్తున్న విషయం తెలుసుకున్న, మాజీ ఎంపీటీసీ, మాల మహానాడు జిల్లా కార్యదర్శి గడ్డం మహేష్ పోలీసులకు సమాచారం అందించడంతో, పోలీసులు నరసింహ ఇంటికి వెళ్లగా, గొలుసులతో కట్టివేసి ఉన్న అతనిని విడిపించి వైద్యం నిమిత్తం, ఘట్కేసర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం అందించి, పోలీస్ స్టేషన్ కు తరలించారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. నరసింహ వృత్తి రీత్యా సెంట్రింగ్ కాంట్రాక్టర్. బాధితుడు నరసింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గొంగడి కప్పి గొర్రె పిల్లను అందించిన.. గుండేటి ఐలయ్య

మన సాక్షి గొంతుక పెద్దపెల్లి :

ధర్మపురి జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి కలిసిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ అనంతరం కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ తో కలిసి గోగడి కప్పి గొర్రె పిల్లను అందించారు ఈ కార్యక్రమంలో కందుల సదాశివ , అశోక్ , సాగర్ , బన్నీ తదితరులు పాల్గొన్నారు.







## మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవని రఘునందన్ రావు గెలుపు ఖాయం

గజ్వేల్,మర్కుక్,మే,03,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి,మాజీ జడ్పీటిసి సింగం సత్తయ్య,ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్,మాజీ అధ్యక్షుడు రమేష్ గుప్తా,ఆధ్వర్యంలో బిజెపి గడపగడప ప్రచారం చేయడం జరిగింది. మెదక్ పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావడం కోసం మరియు గత 10 సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. మెదక్ ఎంపీ అభ్యర్థి ఉద్యమ నేత రఘునందన్ రావు చేసిన సేవలు వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించలని గడప గడప ప్రచారం జోరుగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చైతన్య శంకర్ రెడ్డి,బీసీ మోర్చ అధ్యక్షుడు శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు క్రాంతి కుమార్,శ్రీకాంత్ రెడ్డి, నాయకులు బోయిని కుమార్, కుంట సత్యం,మహేందర్, వివిధ గ్రామాల అధ్యక్షులు,బూత్ అధ్యక్షులు,బీసీ మోక్ష అధ్యక్షులు,ఎస్సీ మోర్చా అధ్యక్షులు,బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## పోచన్నపేటలో ఇంటింటా ప్రచారం

### - చేపట్టిన కాంగ్రెస్ నాయకులు ...

### -చామల గెలుపు కోసం ఇంటింటా ప్రచారం ...





మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని పోచన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని లక్ష్యంతో గ్రామ శాఖ కమిటీ సమక్షంలో ఇంటింటా ప్రచారం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకిరెడ్డి శ్రీధర్ , మేకల ఉపేందర్ రెడ్డి, కోక్కలకొండ బాబు, బాలరాజు , లింగం, తీగల అశోక్, గద్ద సత్యనారాయణ, నర్సింగ ఎల్లేష్ , చోప్పరి కొమురయ్య , పలువురు పాల్గొన్నారు...

## బిజెపిలో భారీగా చేరికలు



కంగ్టి, మే 03, మన సాక్షి గొంతుక:-

సంగారెడ్డి జిల్లా తడ్కల్ గ్రామంలో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ కుమారుడు అభిషేక్ పాటిల్ సమక్షంలో బీఆర్ఎస్ నుంచి రాజ్ కుమార్ , సురేష్ గౌడ్, తదితరులు మంది బిజేపీలో చేరారు. ఈ మేరకు పార్టీలో చేరిన వారందరికీ అభిషేక్ పాటిల్ కండువా కప్పి స్వాగతించారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు మధు, సుబ్బారావు పటేల్, మొగులయ్య, రాజు,రమేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఇంటింటి ప్రచారంలో, బిజెపి గెలుపు కోసం జోరు పెంచిన బిజెపి నాయకులు



మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్, రాజీవ్ గృహకల్ప కాలనీలో, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, బూత్ అధ్యక్షుడు అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో, ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మల్కాజ్గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ. గత పదేళ్లలో బిఆర్ఎస్ తో పాటు మోసపు మాటలు చెప్పి, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, హామీలు పేరుతో చేస్తున్న మోసాలను ఇంటింటికి తిరిగి వివరిస్తూ. 349, 350, 351 బూతులలో గడపగడపకు వెళ్లి మోడీ చేసిన అభివృద్ధి పనులను గురించి ప్రజలకు వివరిస్తూ మోడీ ప్రవేశపెట్టిన పథకాలను దృష్టిలో పెట్టుకొని, బిజెపి పార్టీ కమలం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి, మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, మోడీని ప్రధానమంత్రిగా మూడోసారిగా గెలిపించాలని కోరుతూ, ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, నరేష్ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు






మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో బచ్చన్నపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రిజిస్ట్రేషన్ నెంబర్ 272/2023, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ జర్నలిస్టులు మేకల శ్రీనివాస్ రెడ్డి ,రెడ్డబోయిన హరి, చింతల రాజిరెడ్డి, చింతల మధు కృష్ణ, అల్వాల రాజు తదితరులు పాల్గొనగా ఐవిఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు జిల్లా సందీప్ ,ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, మాజీ సాహస సర్పంచ్ గిద్దల రమేష్, పాల్గొని శాలువలతో సత్కరించి కేకులు కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉండే జర్నలిస్టులో ఒక్కరైనా జంగిలి సాయిబాబాకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో, షబ్బీర్ ,జంగిటి సిద్ధులు, నరేందర్, యాకం, శ్రీను, కర్రె నరేష్, అఖిల్,నాగరాజు, లక్ష్మీనారాయణ, నరేష్ నరసింహ చారి, భాస్కర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు,

# బీజేపీ నేత డాక్టర్ మద్దెల సంతోష్ ముదిరాజ్ కాంగ్రెస్‌లో చేరిక



## బీజేపీకి రాజీనామా.. కాంగ్రేస్‌కు ఘర్ వాపసి.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ జనగామ

బీజేపీ ని వీడి కాంగ్రెస్ లోచేరిన యువనేత జనగామ బీజేపీ కి ఎన్నికల వేళ ఎదురు దెబ్బ తగిలింది జిల్లా లో బలమైన సామాజిక వర్గంమైనా ముదిరాజ్ బీసీ నాయకుడు మరియు ఉద్యమకారుడైన డాక్టర్. సంతోష్ ముదిరాజ్ టీపీసీసీ అధ్యక్షులు సీఎం రేవంత్ గారి సమక్షం లో గర్ వాపసి పిలుపు తో కాంగ్రెస్ లో చేరినారు. 2009 ఉస్మానియా విద్యార్థి జాక్ వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నారు,
శక్తి అప్ సభ్యతల విజయవంతం లో ముఖ్య పాత్ర పోసించారు, 2014, 2018 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే ,బోనగిరి ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికలో కృషి చేసారు,జనగామ మండలం లో 2019 సర్పంచ్ ఎంపీటీసీ, కో–ఆప్రేట్ బ్యాంకు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల గెలుపులో కీలక పాత్ర పోషించారు. 2021 లో రాష్ట్రంలో నెలకొన్న కేసీఆర్ వెతిరేక పరిస్థితి లో పార్టీ వదిలి కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వెతిరేక విధానాల పై అనేక ఉద్యమాలు చేసి హుజూరాబాద్ ఉపఎన్నికలో కేసీఆర్ పై ఈటల రాజేందర్ గారి గెలుపు లో కీలక పాత్ర పోషించారు,2022 మునుగోడు ఎన్నికలలో రాజగోపాల్ రెడ్డి కోసం ముఖ్య పాత్ర పోషించారు, 2023 నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఓయూ జాక్ కన్వీనర్ గా బిజెపి పార్టీలో ఉండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ ముదిరాజ్ శ్రేణులను చైతన్యం చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం దించటం లో విజయం సాధించారు, ఇప్పుడు దేశంలో బీజేపీ కులగణను వెతిరేకిస్తూ, భవిష్యత్ లో రిజర్వేషన్ల ను తొలగిస్తాం అని మాట్లాడుతుంది, భారత ప్రజల సంక్షేమం మరిచి కార్పొరేట్ శక్తులకు దేశ సంపద దోసి పెడుతున్నందుకు మరియు కొత్త వారిని పార్టీ లో ద్రోహులు చూస్తున్న విధానానికి వెతిరేకంగా రాజీనామా చేసి, సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రజా సంక్షేమ విధానాలనై పేదలకు ఉచిత బస్ సౌకర్యం, ఉచిత కరెంటు, 500 లాకే గ్యాస్, ముదిరాజ్ ల అన్ని సమస్యలను ప్రభుత్వం పరిషరిస్తాం మరియు మంత్రి పదవి కేటాయిస్తాం హామీవ్వటం తో తిరిగి కాంగ్రేస్ పార్టీలో ఆదివారం చేరినారు, అంతకు ముందు రాష్ట్ర కాంగ్రేస్ వ్యవరాల ఇంచార్జ్ దీపదాస్ మున్షి ని, బోనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని, జిల్లా మంత్రి కొండ సురేఖ ని, జిల్లా అధ్యకులు కొమ్మూరి ప్రతప్ రెడ్డి ని,మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు,
పార్లమెంట్ ఎన్నికలలో బీసీ లను ముదిరాజులను చైతన్యం చేసి కాంగ్రేస్ పార్టీ బోనగిరి మెదక్ తో పాటు 14 ఎంపీ సీట్లను గొలుసుకోవటానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# బచ్చన్నపేటలో పోలీస్‌ల ఫ్లాగ్ మార్చ్





మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ ఏర్పాటు చేసినట్లు సీఐ సాయి రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డీసీపీ ఏసీపీల సూచనల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన చౌరస్తా, గోపాల్ నగర్ గ్రామం వరకు పోలీస్ ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సమస్యాత్మ క గ్రామాలైన వారందరిపై పోలీసుల నిఘా ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన చర్యలు చేపట్టుట జరుగుతుం దన్నారు. ఇందుకు స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు ఫ్లాగ్ అందుబాటులో ఉంటుందని, హెచ్చరించడానికి ర్యాలీ చేపట్టడం జరిగింద న్నారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా విని యోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాల పోలీసులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కంకల సతీష్ కుమార్, తరిగొప్పుల ఎస్ఐ శ్వేత, కేంద్ర బలగాల వైసీహెచ్ కే రావు, ఎస్సై బాబురావు, తోపాటుగా కేంద్ర బలగాలు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నది మాటంటే మాటే...!

- ఇచ్చిన మాట తప్పని తీన్మార్ మల్లన్న
–తన ఆస్థి పత్రాలను మంత్రి వెంకట్ రెడ్డికి అప్పగించిన తీన్మార్ మల్లన్న





మన సాక్షి గొంతుక ప్రతినిధి/ హైదరాబాద్

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తన కుటుంబసభ్యుల పేర్లపై ఉన్న దాదాపు కోటిన్నర రూపాయల విలువైన ఆస్తి పత్రాలను సభాముఖంగా వందలాది మంది కార్యకర్తల ముందు శుక్రవారం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ అవినీతి రహిత పాలనను అందించాలన్నదే తన ఉద్దేశ్యమని చెప్పారు. రాజకీయాలంటేనే డబ్బు సంపాదన అన్న ప్రచారం ఉందన్నారు. తన జీవితం తెరిచిన పుస్తకమన్నారు. అందుకు తనకు ఎలాంటి ఆస్తులు వద్దని తన ఆస్తులను ప్రభుత్వానికి అప్పగించాలని తీన్మార్ మల్లన్న మంత్రి వెంకట్ రెడ్డిని కోరుతూ ఆయన ఆస్తి పత్రాలను అప్పగించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తి నేటి రాజకీయాల లోకి రావడం శుభ పరిణామమన్నారు. ప్రజాసేవ చేసేందుకు తీన్మార్ మల్లన్న తీసుకున్న నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నట్లు చెప్పారు.

# రిజర్వేషన్ చేసుకుంటే ఫీజు మినహాయింపు : ఆర్టీసి ఎండి



హైదరాబాద్, :

ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ శుభ వార్త చెప్పింది. సుదూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు ఎనిమిది రోజులు ముందుగానే బుకింగ్‌చేసుకుంటే రిజర్వేషన్ ఫీజును మినహాయిస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు టీఎస్ఆర్టీసీ ఎంపీ సజ్జన్నార్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం రిజర్వేషన్ ఛార్జీలను మినహాయిస్తోంది. 8 రోజుల ముందు ముందస్తు రిజర్వేషన్ చేసుకునే వారికి ఈ మినహాయింపు వర్తిస్తుంది. టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం సంస్థ వెబ్‌సైట్‌ను సంప్రదించండి. ట్విట్టర్ వేదికగా ఎండీ పేర్కొన్నారు.

# హమ్మయ్య.. చిరుత చిక్కింది



తప్పించుకు తిరుగుతున్న ఓ చిరుత శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పెట్టిన బోనులో చిక్కింది. చిరుతను పట్టుకోవడానికి అటవీశాఖ అధికారులు ఐదు రోజుల పాటు శ్రమించారు. పులికోసం ఐదు బోన్లను, 20 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. బోనుల్లో మేకలను ఉంచినప్పటికీ అది చిక్కలేదు. పలుమార్లు బోను దగ్గరికి వచ్చినట్టే వచ్చి, మళ్లీ వెనక్కి వెళ్లిపోయింది. అయితే.. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో అది బోనులో చిక్కడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ చిరుతను నెహ్రూ జూపార్క్‌కు తరలించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి ఆమ్రాబాద్ అడవుల్లో వదిలివేస్తామని అధికారులు చెప్పారు.

### గొల్లపల్లి నుంచి ప్రహరీ దూకి..

గత ఆదివారం తెల్లవారుజామున గొల్లపల్లి నుంచి ప్రహరీగోడ దూకి శంషాబాద్ విమానాశ్రయం లోపలికి ఈ చిరుత పులి వచ్చింది. ప్రహరీ దూకుతుండగా ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ వైర్లకు అది తగలడంతో ఎయిర్ పోర్ట్ కంట్రోల్ రూమ్‌లో అలారం మోగింది. దీంతో అప్రమత్తమైన విమానాశ్రయ సిబ్బంది అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. చిరుత కోసం గాలింపు చేపట్టిన అధికారులు బోన్లను ఏర్పాటు చేశారు.



# అవినాష్‌కు ఊరట

- బెయిల్ రద్దుకు నో చెప్పిన హైకోర్టు
- దస్తగిరి వేసిన పిటిషన్ కొట్టివేత
- వైఎస్ కేసులో మరో నిందితుడికి బెయిల్
- మరో ఇద్దరి బెయిల్ నిరాకరించిన కోర్టు

లోక్‌సభ ఎన్నికల వేళ కడప వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డికి ఊరట లభించింది. వైఎస్ వివేకా హత్య కేసులో అవినాశ్ రెడ్డి ముందస్తు బెయిల్ రద్దుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఆయన బెయిల్ రద్దుచేయాలని దస్తగిరి వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. అదేవిధంగా ఈకేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైఎస్ భాస్కర్ రెడ్డికి హైకోర్టు పూర్తిస్థాయి బెయిల్ మంజూరు చేసింది. అయితే.. మరో ఇద్దరు నిందితులైన ఉదయ్ కుమార్ రెడ్డి, సునీల్ యాదవ్‌కు బెయిల్ నిరాకరించింది. కాగా, అవినాశ్‌రెడ్డికి గతేడాది మే 31న హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.



# తెలంగాణపై వరాల జల్లు

## కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

- ఐదు న్యాయాలు, తెలంగాణకు ప్రత్యేక హామీలు
- హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు
- కాజీపేటలో రైల్ కోచ్ ఫ్యాక్టరీకి చర్యలు
- ఏపీలో కలిసిన గ్రామాలు తిరిగి తెలంగాణకే
- సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయ హోదా
- ఐటీఐఆర్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తాం
- బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు
- పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా
- తెలంగాణకు జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం
- మేనిఫెస్టోలో కీలకాంశాలను చేర్చిన కాంగ్రెస్ పార్టీ
- గాంధీభవన్‌లో రిలీజ్ చేసిన దీపాదాస్ మున్షీ, శ్రీధర్‌బాబు

లోక్ సభ ఎన్నికల కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్పెషల్ మేనిఫెస్టోను శుక్రవారం హైదరాబాద్‌లో విడుదల చేసింది. ఐదు న్యాయాలు, తెలంగాణకు ప్రత్యేక హామీలు అనే పేరుతో దీన్ని టీ కాంగ్రెస్ రూపొందించింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ఈ మేనిఫెస్టో తెలుగు కాపీని పార్టీ కార్యాలయమైన గాంధీ భవన్‌లో శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు మరికొందరు నేతలు పాల్గొన్నారు.

### యువత, మహిళలు, కార్మికులకు ప్రాధాన్యం..

యువత, రైతులు, మహిళలు, కార్మికులకు న్యాయం చేసేలా మేనిఫెస్టో ఉందని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. తెలంగాణకు అన్ని రకాలుగా న్యాయం చేసేలా దీన్ని తయారు చేశామని వివరించారు. తెలంగాణలో 15 ఎంపీ సీట్లు సాధించడం ద్వారా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో హామీలను అమలు చేస్తామని శ్రీధర్ బాబు చెప్పారు.

### మేనిఫెస్టోలోని హామీలు ఇవే..

- హైదరాబాద్ లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు
- హైదరాబాద్ కు ఐటీఐఆర్ ప్రాజెక్టు
- కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం
- హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు
- ఏపీలో కలిపిన 5 గ్రామాలు మళ్లీ తెలంగాణకు తీసుకొస్తాం
- పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా
- హైదరాబాద్ లో నీతి ఆయోగ్ ప్రాంతీయ కార్యాలయం
- రామగుండం–మణుగూరు మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణం
- నాలుగు కొత్త సైనిక్ స్కూళ్లు
- కేంద్రీయ విద్యాలయాల రెట్టింపు
- నవోదయ విద్యాలయాల సంఖ్య రెట్టింపు
- రాష్ట్రానికి జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం
- ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ఆధ్వర్యంలో వైద్య పరిశోధన సంస్థ
- నేషనల్ ఏవియేషన్ యూనివర్సిటీ
- రాష్ట్రానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టీ)
- తెలంగాణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ ఈఆర్) ఏర్పాటు
- సర్పంచులకు నేరుగా కేంద్రం నిధులు
- ప్రతి ఇంటికీ సొంత విద్యుత్ ఉత్పత్తి సంస్థ
- హైదరాబాద్ – బెంగళూరు మధ్య ఐటీ, పారిశ్రామిక కారిడార్
- హైదరాబాద్ – నాగ్ పూర్ పారిశ్రామిక కారిడార్
- హైదరాబాద్ – వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్
- అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక, వినోద కేంద్రం
- సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా

# ..మరో తివారీ

- బెంగాల్ గవర్నర్‌పై లైంగిక వేధింపుల కేసు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన రాజభవన్ ఉద్యోగిని
- కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- నిజం నిలకడమీద తేలుతుందన్న గవర్నర్

బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు వెల్లువెత్తాయి. బోస్ తనను వేధింపులకు గురి చేశారని ఓ మహిళ ఆరోపణ చేశారు. కోల్‌కతా రాజ్‌భవన్‌లో తాత్కాలిక సిబ్బందిగా పనిచేస్తున్న మహిళ స్థానికంగా ఉన్న హరే స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదు చేశారు. ఉద్యోగం విషయమై గవర్నర్ బోస్ ఆ మహిళను రెండు సార్లు పిలిచినట్లు, ఆ సందర్భాల్లో వేధింపులకు గురిచేసినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.



### స్పందించిన గవర్నర్

ఈ ఆరోపణలపై గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ స్పందించారు. సత్యం గెలుస్తుందని , కల్పిత కథనాలను చూసి తాను ఎప్పుడూ భయపడనన్నారు. ఇలా తనను కించపరచడం ద్వారా ఎన్నికల్లో ప్రయోజనం పొందాలని ఎవరైనా కోరుకుంటే, గాడ్ బ్లెస్ దెమ్. కానీ, బెంగాల్‌లో అవినీతి, హింసకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని ఆపలేరని బోస్ పేర్కొన్నారు. మరోవైపు గవర్నర్‌పై వస్తున్న ఆరోపణలపై టీఎంసీ నాయకురాలు శశి పంజా స్పందిస్తూ.. తాము దిగ్భ్రాంతికి గురయ్యామన్నారు. సందేశ్‌ఖాలీకి వెళ్లి మహిళల హక్కుల గురించి మాట్లాడిన ఆయన, ఇప్పుడు చాలా అవమానకరమైన ఘటనకు పాల్పడటం బాధాకరమని అన్నారు.

# దోస్త్ 2024 నోటిఫికేషన్ విడుదల

- 6 నుంచి మొదటి విడత రిజిస్ట్రేషన్లు
- డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నోటిఫికేషన్
- విడుదల చేసిన ఉన్నత విద్యామండలి

రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ తెలంగాణ (DOST2024) నోటిఫికేషన్‌ను ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. దీనిద్వారా ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు, శాతవాహన, మహిళా యూనివర్సిటీ, జేఎన్‌టీయూ, పాలిటెక్నిక్‌లో డీఫార్మా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం మూడు విడుతల్లో అడ్మిషన్ ప్రక్రియను నిర్వహిస్తారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. మొదటి విడుత రిజిస్ట్రేషన్లు మే 6న ప్రారంభమవుతాయి. ఈ నెల 25 వరకు విద్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు మే 15 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. జూన్ 3న సీట్లను కేటాయిస్తారు. జూన్ 4 నుంచి 10వ తేదీ వరకు విద్యార్థులు సంబంధిత కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. సెకండ్ ఫేస్ రిజిస్ట్రేషన్ జూన్ 4న ప్రారంభమవుతుంది. 13వ తేదీవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. జూన్ 4 నుంచి 14 వరకు వెబ్ ఆప్షన్స్ చేసుకోవచ్చు. ఇక జూన్ 18న సీట్లను కేటాయిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు సంబంధిత కాలేజీల్లో జూన్ 19 నుంచి 24వ తేదీలోపు సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఇక చివరిదైన మూడో విడుత రిజిస్ట్రేషన్ జూన్ 19న ప్రారంభమవుతుంది. జూన్ 25 వరకు అభ్యర్థులు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవచ్చు. అదే నెల 19 నుంచి 26 వరకు వెబ్ ఆప్షన్స్ ఇవ్వవచ్చు. జూన్ 29న సీట్లను కేటాయిస్తారు. అదే రోజు నుంచి జూలై 3 వరకు విద్యార్థులు సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. కాగా, మూడో విడుత రిజిస్ట్రేషన్లకు విద్యార్థులు రూ.400 చెల్లించాల్సి ఉంటుంది. జూలై 7 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

# దేవుళ్ల పేరుతో రాజకీయం



దేవుళ్ల పేరుతో రాజకీయం చేస్తూ.. దేవుళ్లకే శఠగోపం పెట్టిన బీజేపీ అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని నిర్మల్ జిల్లా లో లోక్‌సభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సీతక్క మాట్లాడుతూ.. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించి, కూలీలతో సమావేశం అయ్యారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగినా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన వంద రోజులు పనికి గత పది ఏళ్ల నుంచి బీజేపీ ప్రభుత్వ కూలీ పెంచలేదని అన్నారు. అంతే కాకుండా పేదల ఉపయోగించి వస్తువులపైన పన్నులు వేసి పీడిస్తున్నారన్నారు.. అయోధ్య రాముడు పేరుతో దేశంలో అన్ని కుటుంబాల నుంచి లక్షల కోట్లు చందాలు వలసూలు చేసి, ఖర్చు పెడుతున్నారే గాని, తెలంగాణలో రాష్ట్రంలో ఉన్న భద్రాచలం రాముడికి మొండి చేయి చూపిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రాగానే మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మహిళా సంఘాలకు ఇచ్చేందుకు ఆలోచిస్తున్నాం అన్నారు. ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతులకు ఉపయోగపడనంగా చేస్తామని అన్నారు.

# ఎన్నిసార్లు లాంచ్ చేసినా సక్సెస్ కాలేదు

- రాహుల్ బాబా అంటూ అమిత్‌షా సెటైర్లు
- రాయ్‌బరేలీలో ఓటమి తప్పని విమర్శలు

రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలి నుంచి పోటీలో దిగుతుండటంతో ఓటమి భయంతోనే ఆయన రెండో స్థానం నుంచి పోటీలో ఉన్నారని బీజేపీ నేతలు విరుచుకుపడుతున్నారు. కర్నాటకలోని చిక్కోడిలో శుక్రవారం ఎన్నికల ప్రచార ర్యాలీకి హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీనిపై స్పందించారు. రాహుల్ బాబాను సోనియా గాంధీ 220 సార్లు లాంచ్ చేసినా ఇంతవరకూ విజయవంతం కాలేదని ఎద్దేవా చేశారు. ఇవాళ రాహుల్ గాంధీ అమేథి నుంచి పారిపోయి రాయ్‌బరేలిలో నామినేషన్ దాఖలు చేశారని అన్నారు.

### రాహుల్ బాబా ఓటమి తప్పదు..

రాహుల్ గాంధీకి ఈ వేదిక నుంచి తాను ఓ విషయం చెప్పదలుచుకున్నానని, ఈ ఎన్నికల్లో రాహుల్ బాబా రాయ్‌బరేలి నుంచి బీజేపీ అభ్యర్థి చేతి దినేష్ ప్రతాప్ సింగ్ చేతిలో భారీ తేడాతో ఓడిపోనున్నారని జోస్యం చెప్పారు. ఇక అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ సైతం రాయ్‌బరేలి బరిలో రాహుల్ దిగడంపై స్పందించారు. కేరళలోని వయనాడ్‌లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ రాయ్‌బరేలి నుంచి కూడా పోటీ చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ రాజ్యంగాన్ని మార్చాలని కోరుకుంటోందని, దళితులు, ఓబీసీ కోటాలను కత్తిరించి వాటిని




జిహాది ఓటు బ్యాంక్‌కు పంచాలని కుయుక్తులు పన్నుతోందని మోదీ దుయ్యబట్టారు. విపక్షాలు దేశాన్ని అభివృద్ధి చేయాలని కోరుకోవని, ఓట్ల కోసం సమాజాన్ని విచ్ఛిన్నం చేయడమే వాటికి తెలిసిన మార్గమని ఆరోపించారు.






# ఆ ఒక్కటీ అడక్కు

## హాయిగా నవ్వుకుందా...

మండు వేసవిలో మలయమారుతంలా హాయిగా నవ్వకునే సినిమా అ ఒక్కటి అడక్కు.. టాలీవుడ్ లో అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత క్యామెడీ సినిమాలో నటించి మెప్పించాడు. ఈ మూవీలో అల్లరి నరేష్ పెళ్లి కాని ప్రసాద్ రోల్ చేశాడు. ఏజ్ బార్ అవుతున్నా అమ్మాయి దొరక్క ఇబ్బంది పడే యువకుడు పాత్ర చేశాడు. అబ్బాయిలకు అమ్మాయిలు దొరకడం లేదు. ఇది ఓ దశాబ్దకాలంగా వేధిస్తున్న సమస్య. పెళ్లి ప్రయత్నాలు చేసి విసిగిపోయి ఆత్మహత్యలు చేసుకున్న కుర్రాళ్లకు సంబందించిన వార్తలు మనం తరచూ చూస్తున్నాము. పెళ్లి కాకపోవడం ఒక బాధ అయితే... సొసైటీకి సమాధానం చెప్పకోలేకపోవడం మరొక సమస్య. ఈ పాయింట్ ఆధారంగా తెరకెక్కిందే ఆ ఒక్కటీ అడక్కు. దర్శకుడు పెళ్లిని బిజినెస్ గా మార్చేసిన విధానం. దాని చుట్టూ జరుగుతున్న వ్యాపారం, మాట్రిమోని సైట్స్ పాటించే పద్దతులను కామెడీగా చెప్పే ప్రయత్నం చేశాడు.ఈ డ్రామా ఒకింత నవ్వులు పూయిస్తుంది. పెళ్లికాని ప్రసాద్ పాత్రలో అల్లరి నరేష్ చక్కగా సెట్ అయ్యాడు. పాత్ర ఏదైనా పరకాయ ప్రవేశం చేయడం అల్లరి నరేష్ కి సహజంగా ఉన్న టాలెంట్. ఫరియా తన క్యూట్ యాక్టింగ్ తో మెప్పిస్తుంది. వెన్నెల కిషోర్, వైవా హర్ష కామెడీ పంచడంలో సపోర్ట్ చేశారు. సెకండ్ హాఫ్ ని కూడా కామెడీతో ఆరంభించిన దర్శకుడు సీరియస్ ఇష్యు తో కూడిన హాట్ సీన్స్, డైలాగ్స్ తో కథను మలుపు తిప్పాడు. ఈ మూవీకి గోపి సుందర్ మ్యాజిక్ ఒక్కటే మైనస్.. మల్లి అంకం దర్శకత్వం వహించగా.. రాజీవ్ చిలక నిర్మించారు. వీకెండ్ లో కుటుంబం అంతా చూడతగ్గ సినిమా..

# శబరి.. సింగిల్ మదర్ స్టోరీ

ఈ వారం విడుదలైన మూవీ లేడీ ఓరియెంటెడ్ బేస్ తో రూపొందించారు.. ప్రధాన పాత్రలో వరలక్ష్మి శరత్ కుమార్ నటించింది. ఇది తన తొలి నాయికా ప్రాధాన్య చిత్రం. సైకలాజికల్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా శబరి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కథ విషయానికి వస్తే సింగిల్ మదర్ గా ఉన్న వరలక్ష్మి - సంజన ప్రేమించిన వాడికి ప్రేమకు దూరమై కుమార్తె నివేక్షణతో కలసి ముంబై నుంచి విశాఖకు వచ్చేస్తుంది..అక్కడ తన కాలేజీ మిత్రుడు, న్యాయవాది అయిన రాహుల్ (శశాంక్)ను కలుస్తుంది. అతని రిఫరెన్స్‌తోనే ఓ కంపెనీలో జుంబా ట్రైనర్‌గా ఉద్యోగం సంపాదిస్తుంది. అయితే అంతా సాఫీగా సాగిపోతుందనుకుంటున్న తరుణంలో సంజనకు ఓ చిత్రమైన సమస్య ఎదురవుతుంది. సైకోగా మారిన సూర్యం (మైమ్ గోపి) అనే వ్యక్తి రియా తన బిడ్డని.. ఆ పాపను తనకు అప్పగించాలని.. లేదంటే చంపేస్తానంటూ ఆమె వెంటపడటం మొదలు పెడతాడు. మరోవైపు అరవింద్ కూడా తన కూతుర్ని తనకు అప్పగించాలంటూ కోర్టు మెట్లు ఎక్కుతాడు. మరి ఆ తర్వాత ఏమైంది?కూతుర్ని కాపాడుకునేందుకు సంజన ఏం చేసింది?రియా నిజంగా తన కూతురా? కాదా? సైకో సూర్యం నుంచి సంజన ప్రాణానికి వచ్చిన ముప్పేం అతనికి అరవింద్‌కు ఏమైనా సంబంధం ఉందా?అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. పాత కథే కాని కాస్త కొత్తధనంగా తీశారు.సింగిల్ మదర్‌గా సంజనా పాత్రలో వరలక్ష్మి శరత్ కుమార్ సహజమైన నటనతో ఆకట్టుకుంది. సైకో సూర్యం పాత్రలో మైమ్ గోపి నటన ఆకట్టుకుంటుంది. అరవింద్‌గా గణేశ్ వెంకట్రామన్, రియాగా నివేక్షతో పాటు సినిమాలోని మిగతా పాత్రలన్నీ పరిధి మేరకు ఉంటాయి. గోపీసుందర్ నేపథ్య సంగీతం సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. విజువల్స్ బాగున్నాయి. కథకు తగ్గట్లుగా నిర్మాణ విలువలున్నాయి.







### ప్రసన్నవదనం..

# సుహాస్‌కు మరో హిట్

- సస్పెన్స్ థ్రిల్లర్
- ఉత్కంఠగా క్లైమాక్స్..

అంబాజీపేట బ్యాండ్ మేళంతో హిట్ అందుకున్న సుహాస్ తాజాగా నటించిన మూవీ ప్రసన్నవదనం . పాయల్ రాధాకృష్ణ, రాశీసింగ్, నందు, వైవా హర్ష, నితిన్ ప్రసన్న, సాయి శ్వేత, కుశాలిని తదితరులు నటించిన ఈ మూవీకి అర్జున్ వైకె దర్శకుడు. కథ విషయానికి వస్తే సూర్య (సుహాస్) రేడియో జాకీగా పనిచేస్తుంటాడు. ఒక ప్రమాదం అతని జీవితాన్ని తలకిందులు చేస్తుంది. అమ్మానాన్నల్ని కోల్పోవడంతో పాటు... ఫేస్ బ్లైండ్ నెస్ (ప్రోసోపాగ్నోసియా) అనే సమస్య బారిన పడతాడు. ఫేస్ బ్లైండ్‌నెస్‌తో ఎవరి మొహాల్నీ గుర్తు పట్టలేడు, వాయిస్‌నీ గుర్తించలేడు. తన స్నేహితుడు విఘ్నేష్ (వైవా హర్ష)కి తప్ప తన సమస్య ఎవరికీ తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటూ కాలం గడుపుతుంటాడు. ఆద్య (పాయల్)తో ప్రేమలో కూడా పడతాడు. ఇంతలోనే తన కళ్ల ముందు ఓ హత్య జరుగుతుంది. తనకున్న సమస్యతో ఆ హత్య ఎవరు చేశారో తెలుసుకోలేడు. కానీ, పోలీసులకి ఈ విషయం తెలియాలని ప్రయత్నిస్తాడు. ఆ వెంటనే అతనిపై దాడి జరుగుతుంది. అయినా వెనకడుగు వేయని సూర్య.. ఏసీపీ వైదేహి (రాశిసింగ్) దగ్గరికి వెళ్లి జరిగిన విషయం చెబుతాడు. తనకున్న సమస్యనీ వివరిస్తాడు. అనూహ్యంగా ఆ హత్య కేసులో సూర్యనే ఇరుక్కోవల్సి వస్తుంది. ఇంతకీ ఆ హత్య ఎవరు చేశారు?హత్యకి గురైన అమ్మాయి ఎవరు?ఆ కేసులో సూర్యని ఇరికించింది ఎవరు?అసలు నిందితులు ఎప్పుడు ఎలా బయటికొచ్చారు?సుహాస్ ప్రేమకథ ఏ తీరానికి చేరింది? తెలియాలంటే సినిమా చూడాల్సిందే!



# రాశి.. అందల చిలుక

రాశి ఖన్నా తాజాగా తన గ్లామరస్ లుక్ పోస్ట్ చేసింది. మినీ డ్రెస్ లో రాశి ఖన్నా ఇస్తున్న ఫోజులు యువతని ఆకర్షించే విధంగా ఉన్నాయి. రాశి ఖన్నా టాలీవుడ్ లో బ్యూటీ ఏంజిల్. ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో ఈ యంగ్ బ్యూటీ నటించింది. ఊహలు గుసగుసలాడే చిత్రంతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రాశి యువతలో మంచి క్రేజ్ తెచ్చుకుంది. కానీ ఇటీవల రాశి ఖన్నాకి అంతగా కలసి రావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు డిజాస్టర్ అవుతున్నాయి. ఇప్పటి ట్రెండ్ కు తగ్గట్లుగా నటించడం.. అందంతో మెప్పించడంతో రాశి క్రేజ్ బాగా పెరిగింది. తాజాగా రాశి ఖన్నా కళ్ళు చెదిరే అందమైన డ్రెస్ లో మెరుపులు మెరిపించింది. తన గ్లామరస్ లుక్ పోస్ట్ చేసింది. మినీ డ్రెస్ లో రాశి ఖన్నా ఇస్తున్న ఫోజులు యువతని ఆకర్షించే విధంగా ఉన్నాయి.తన గ్లామర్ తో చేతబడి చేస్తున్నా అంటూ రాశి ఖన్నా ఈ ఫోటోలకు కామెంట్ పెట్టింది.

# రెడ్ చాక్లెట్

హెబ్బా పటేల్.. కుమారి 21 ఎఫ్ సినిమాతో టాలీవుడ్ లో ఓ రేంజ్ లో క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. అంతకుముందు 'అలా ఎలా?' అనే ఓ చిన్న సినిమా చేసినా.. కుమారి 21 ఎఫ్ మూవీతో లైమ్ లైట్ లోకి వచ్చింది. తన అందంతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకుంది. చెప్పాలంటే యూత్.. ఈ అమ్మడికి బాగా కనెక్ట్ అయ్యారు. ఒక్క మూవీతో యువతలో విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకుంది. కుమారి 21 ఎఫ్ మూవీ హెబ్బాకు పెద్ద బ్రేక్ ఇచ్చిందని చెప్పవచ్చు. కానీ ఆమె మళ్లీ ఆ రేంజ్ హిట్ అందుకోలేకపోయింది. ఈడోరకం ఆడోరకం, ఎక్కడికి పోతావు చిన్నవాడా వంటి పలు సినిమాల్లో నటించినా.. హెబ్బా ఖాతాలో సరైన హిట్ పడలేదు. దీంతో స్పెషల్ సాంగ్స్ కు ఓకే చెబుతోంది. ఏ మాత్రం అవకాశం దొరికినా మళ్లీ కమ్ బ్యాక్ ఇవ్వాలని ట్రై చేస్తున్న హెబ్బా.. ప్రస్తుతం ధూంధాం మూవీ చేస్తోంది. చేతన్ కృష్ణ హీరోగా నటిస్తున్న ధూంధాం మూవీ నుంచి ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ లో హెబ్బా ట్రెడిషనల్ గా కనిపించింది. పొట్టి దుస్తుల్లో ఎక్కువగా ఎట్రాక్ట్ చేసే హెబ్బాను ఈ గెటప్ లో చూసి అంతా షాకయ్యారు. ఇక సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు.. తాజాగా కొత్త పిక్స్ షేర్ చేసింది.లాంగ్ ఫ్రాక్ లో వేరే లెవెల్ లో గ్లామర్ షో చేసింది హెబ్బా. ఎద అందాలు హైలెట్ అయ్యేలా స్టిల్స్ ఇచ్చింది. కుర్రాళ్లను తను చూపుతో మైమరిపిస్తోంది. ఎవరైనా ఫ్లాట్ అయ్యేలా కిల్లింగ్ లుక్స్ తో ఆ క ట్టుకుంటోంది. నెట్టింట సెగలు పుట్టిస్తోంది.

